


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :177 | సోమవారం 30 జూన్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## " స్వేచ్ఛ ఎక్కడ? "



నిర్భయత్వం నిక్కచ్చితనం
నిండుగా నిలుపుకున్న
స్వేచ్ఛాపావురమదిజి
అవినీతినెండకట్టడం
అన్యాయాన్నిలువరించడం

ఉద్యమ నేపథ్యంలో
మొక్కవోని ధైర్యానికి
మాటలతూటాలతోజి
నిలువెత్తు ప్రశ్న అది

అంతటి వజ్రాన్ని
ఎంత తెలివిగా
భస్మమయేలా చేసి
తప్పించుకుందుకు
ఎన్ని ఎత్తులు వేస్తున్నారు
జిమ్మిక్కులు చేస్తున్నారు

తోటి నరమాంసం సుష్టుగా మెక్కి
ప్రేవుల్ని దండలా వేలాడేసుకుని
కొండంత అండ ఉందని
బలుపు చేష్టలతో పొగరుబోతు
ఆ అనుమానితుడు

రాజకీయ చొక్కాల కండకావరంతో
కారులో కాలరెగరేస్తూ నిస్సిగ్గుగా పచార్లు
చట్టం చుట్టంకదా తిమ్మినిబొమ్మని
చేయడానికున్న సవాలక్ష దారుల్ని
ఇప్పటికిప్పుడే శాశ్వతంగా మూసేయాలి

నిజాన్ని నిగ్గుతేల్చడానికి
ఎంత మానవ నైతిక బలం
ఎంత సమైక్య పోరుసలపాలో
మీన మేషాలు లెక్కలు కాదు..
రంగురంగుల జెండాల తేడాలు
వదలండి

అసత్య ప్రచారాలను
అభూతకల్పనలను
టి.ఆర్.పి. రేటి(పి)స్టులని
అడ్డుకుందాం
దందాల దుర్మార్గంకట్టడిచేయ
కలిసి కట్టుగా కదలండి.
స్వేచ్ఛను మళ్ళీ విహరింపచేయండి.

కపిల రాంకుమార్
ఖమ్మం
9849535033



2 లో

# మోదీ సర్కారు నెరవేర్చింది

- నిజామాబాద్‌లో పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా
- పసుపు బోర్డు ఏర్పాటుతో.. నిజామాబాద్ కు పసుపుకు అంతర్జాతీయ గుర్తింపు
- ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, ఎక్స్‌పోర్ట్‌లకు బోర్డు ఉపయోగపడనుందని స్పష్టం
- పాక్ అణు బాంబు బెదిరింపులు లాభం లేదు
- శత్రుభూమిలోకి వెళ్లి సైన్యం ప్రతీకారం తీర్చింది
- ఉగ్ర స్థావరాలు, కీలక టెర్రరిస్టులు నాశనం
- నక్సలిజాన్ని తుదముట్టిస్తాం
- సరెండర్ అవండి లేకపోతే అంతమే
- కాంగ్రెస్ మాదిరి మేము కాదు - ఆయుధాలు వదిలితేనే చర్చలు
- మావోయిస్టుల విధ్వంసంతో ఆదివాసీలు అభివృద్ధి కోల్పోతున్నారని విమర్శ

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):** నిజామాబాద్‌లో పసుపుబోర్డు ఏర్పాటుతో అక్కడి పసుపుకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందన్నారు కేంద్రమంత్రి అమిత్‌షా. ఆదివారం నిజామాబాద్‌లో పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించారు అమిత్‌షా. ఈ సందర్భంగా మాట్లాడిన అమిత్‌షా.. నిజామాబాద్ ప్రజల 40యేళ్ల పసుపు బోర్డు కలను ప్రధాని మోదీ సర్కార్ నెరవేర్చిందన్నారు.

బోర్డు ఏర్పాటుతో తెలంగాణ పసుపు రైతులకు ప్రధానిమోదీ పసుపుబోర్డును కానుకగా ఇచ్చారు. బోర్డు ఏర్పాటుతో పసుపు రైతుల జీవితం మారుతుందన్నారు. ర్డు ఏర్పాటుతో నిజామాబాద్ పసుపుకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వస్తుందన్నారు. బోర్డు ఆధ్వర్యంలో ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, ఎక్స్‌పోర్టు జరుగుతుందని అన్నారు అమిత్‌షా.

# కాసేపట్లో నిన్ను లేపేస్తాం..

## ఎంపీ రఘునందన్ కు మరోసారి బెదిరింపు కాల్


2 లో

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):** బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు మరోసారి బెదిరింపు కాల్ వచ్చింది. మరికాసేపట్లో ఆయన్ను చంపేస్తామని.. ఆపరేషన్ కగార్ ఆపాలని ఫోన్ చేశారు. తమ టీమ్ లు హైదరాబాద్లో ఉన్నాయని.. దమ్ముంటే కాపాడుకోవాలని సవాల్ విసిరారు. రఘునందన్ 2 రోజుల క్రితం హైదరాబాద్ లోని యశోద ఆస్పత్రిలో కాలికి సర్జరీ చేయించుకున్నారు. అక్కడ చికిత్స పొందుతుండగా ఈ ఫోన్ కాల్ వచ్చింది.

### జూన్ 23న మొదటి బెదిరింపు

జూన్ 23న మొదటి బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. ఒక వ్యక్తి ఫోన్ చేసి "నేను మావోయిస్టును.. మధ్యప్రదేశ్ నుంచి కాల్ చేస్తున్నా.. సాయంత్రం లోగా నిన్ను లేపేస్తాం.. దమ్ముకంటే కాపాడుకోండి" అని బెదిరించాడు

# ఒక్క అవకాశం ఇవ్వండి

## మీరు అందరికీ ఇచ్చారు అవకాశం. ఈసారి బీజేపీకి ఇవ్వండి అధికారం - కేంద్ర మంత్రి బండి సంజయ్


2 లో

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):** 'తెలంగాణ ప్రజలారా.. మీరు అందరికీ ఇచ్చారు అవకాశం. ఈసారి బీజేపీకి ఇవ్వండి అధికారం' అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలను అభ్యర్థించారు. నిజామాబాద్‌లో ఆదివారం పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగిన రైతు మహా సమ్మేళన సభలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో బండి సంజయ్ కుమార్ లేచి మాట్లాడేందుకు సిద్ధమవ్వగానే చప్పట్లతో సభ దద్దరిల్లింది.

# భారత్ ట్రకోమా రహిత దేశం


**WHO ప్రకటించింది**

- యోగా ప్రపంచ విస్తరణ పథంలో ఉంది
- ఎమర్జెన్సీ విధించిన వారు రాజ్యాంగ హంతకులు
- బోడోల్యాండ్ నుంచి ఫుట్‌బాల్ వీరులకి మోదీ ప్రశంసలు - దేశానికి ఆదర్శంగా పేర్కొన్నారు
- నూనె వినియోగం 10% తగ్గించుకోండి
- మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ


2 లో

# ఒక్క పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా?

## - కేటీఆర్


2 లో

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):** కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ టూరు, పసుపు బోర్డు ప్రారంభోత్సవం పై గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కౌంటర్ ఇచ్చారు. అసలు ఒక్క పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా అంటూ నిలదీశారు. ఇదే సంవత్సరం జనవరి 14వ తేదీన నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ హెూటల్ లో ఢిల్లీ నుంచి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ వర్చువల్ గా పసుపు బోర్డును ప్రారంభించేసారని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ హెూం శాఖ మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని చురకలు అంటించారు.

# జరిగింది దాడి కాదు.. నిరసన మాత్రమే..

- మీడియా ముసుగులో స్లాటర్ హౌస్‌లు నడుస్తున్నాయ్
- మీడియా ముసుగులో దాడి చేస్తే కేసీఆర్ అభిమానులు చూస్తూ ఊరుకోరు
- ఆ ఛానెల్ యాజమాన్యం కేసీఆర్, కేటీఆర్‌కు భేషరతుగా క్షమాపణ చెప్పాలి
- ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ విఫలమైంది - సాగునీళ్ల లేక రైతులు అల్లాడుతున్నారు
- బిన్ లాడెన్ లాగా ఎక్కడ దాక్కున్నా పట్టుకొని మీపని చెప్తాం. - జగదీష్ రెడ్డి

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):** మీడియా ముసుగులో కొంతమంది స్లాటర్ హౌస్‌లు నడుపుతున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిత్వాలను హననం చేసే దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. మీడియా ముసుగులో దాడి చేస్తే కేసీఆర్ అభిమానులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మీ దాడులకు తాము ప్రతి దాడులు చేస్తే తట్టుకోలేరని చెప్పారు.


2 లో

# ఫోన్ ట్యాపింగ్ దేశ చరిత్రలో అమానుష చర్య..

## మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు


2 లో

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసు పై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం మహా న్యూస్ రౌండ్ టేబుల్ సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని అన్నారు. ఛానల్‌పై గుండాలు, రౌడీల్లా దాడి దుర్మార్గమని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌తో ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీఆర్ఎస్ నేతల పన్నాగం పన్నారు.

# వాళ్లు గల్లీలో కుస్తీ .. ఢిల్లీలో దోస్తీ..

- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీలాగా వ్యవహరిస్తున్నాయి
- ప్రజల సంక్షేమం కాదు.. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలు చేస్తున్న బీఆర్ఎస్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది
- ఉద్యోగులను రెచ్చగొట్టే బీఆర్ఎస్ కుట్రలు విఫలమవుతాయి
- పార్టీ వర్గానికి గుడ్‌న్యూస్ నామినేటెడ్ పోస్టుల భర్తీ త్వరలోనే -మంత్రి పొన్నం ప్రకటన


2 లో

# ఒక్క అవకాశం ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

ప్రజా స్పందనను చూసిన అమిత్ షా నవ్వుతూ బండి సంజయ్ ప్రసంగాన్ని ఆలకించారు.

సభలో బండి సంజయ్ మాట్లాడుతూ.. 'నిజామాబాద్ జిల్లా వాళ్లు గొప్పోళ్లు. మీరు కొట్లాడి సాధించుకున్నరు. మీరంతా లేచి అమిత్ షాకు ధన్యవాదాలు తెలపాలని కోరుతూ చప్పట్లు కొట్టండి.ఇందరూ రైతులు హీరోలు. మీరు చేసిన ఉద్యమాలు మామూలు కాదు. అరవింద్‌ను అంతా పసుపు అరవింద్ అంటున్నారు. మాది రైతు ప్రభుత్వం. రైతును రాజును చేయాలనేది గత నినాదం.. కానీ రైతును రారాజు, మహారాజు చేయాలనేది మోదీ సర్కార్ నినాదం. తెలంగాణ ప్రజలారా.. మీ అందరినీ ఒకటే కోరుతున్నా.. అందరికీ ఇచ్చారు అవకాశం.. బీజేపీకి ఇవ్వండి అధికారం' అని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):**తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. మంగళశారం ఎన్నిక జరుగనుంది. బీజేపీ అధ్యక్ష రేసులో రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్ ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మహిళల కోటాలో డీకే అరుణ ఆశిస్తున్నట్లు సమాచారం. మరోవైపు తమకూ అవకాశం ఇవ్వాలని రామచందర్ రావు, తల్లోజు ఆచారి అధిష్టానం వద్ద మొరపెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేసేందుకు కేంద్ర మంత్రి, పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి శోభా కరంద్లాజే ఆదివారం హైదరాబాద్ రానున్నారు. అధ్యక్షునిగా ఎన్నికయ్యే నేతకు ఆదివారం సాయంత్రం లేదంటే సోమవారం ఉదయం సంకేతాలు ఇవ్వనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బీసీ నేత ఉండటం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆ వర్గం నేతకే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఇచ్చేందుకు అవకాశాలు అధికంగా ఉంటాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అదే కోణంలో నిర్ణయం తీసుకుంటే- ఈటల, లక్ష్మణ్, అర్వింద్‌లలో ఒకరికి ఛాన్స్ దక్కనుంది.

## జరిగింది దాడి కాదు.. నిరసన మాత్రమే

### : మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):**మీడియా ముసుగులో కొంతమంది స్లాటర్ హౌస్‌లు నడుపుతున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిత్వాలను హననం చేసే దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. మీడియా ముసుగులో దాడి చేస్తే కేసీఆర్ అభిమానులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మీ దాడులకు తాము ప్రతి దాడులు చేస్తే తట్టుకోలేరని చెప్పారు. సూర్యాపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీడియా ముసుగులో ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్‌లపై అసత్య ప్రచారాలు చేస్తున్నదని కాంగ్రెస్ పైమండిపడ్డారు. ఏడాదిన్నరగా మీడియాని అడ్డం పెట్టుకుని కేసీఆర్‌పై కుట్రలు చేస్తూన్నరని చెప్పారు. తమను ఇబ్బందిపెట్టే వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని, చంద్రబాబు , రేవంత్‌ను చూసి మురుస్తున్న వారిని భవిష్యత్తులో ఎవ్వరూ కాపాడలేరని స్పష్టం చేశారు. పథకం ప్రకారమే బీఆర్‌ఎస్‌పై దుర్మార్గానికి పాల్పడుతున్నారని చెప్పారు. మీడియా కేంద్రాల ముసుగులో కబేళాలు (స్లాటర్ హౌస్‌లు) నడుపుతున్నారని మండిపడ్డారు. తెలంగాణాను ఆంధ్ర నుంచి విడదీశారనే అక్కసుతోనే కేసీఆర్‌పై కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. తమ పిటిషన్లపై ప్రేక్షక పాత్రపోషించే పోలీసులు.. తమపైనే తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు.

'రాజకీయ పార్టీలుగా మేమూ మేమూ తేల్చుకుంటాం. మీడియా అసత్య ప్రచారాలెందుకు. ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ పైనా మీ ప్రేలాపనలు. ఉద్యమం నుంచి వచ్చినోళ్లం కేసులకు భయపడతామా. మహా న్యూస్‌పై దాడి చేశారని ముసలి కన్నీరు కారుస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్‌పై అక్కసుతో అదేపనిగా పెట్టుకొని దాడులు చేస్తున్నారు. నిన్న జరిగింది దాడి కాదు.. నిరసన మాత్రమే. మా సహనానికి పరీక్ష పెట్టొద్దు. మీడియా ముసుగులో మీ ఇష్టం వచ్చిన బూతులు మాట్లాడితే ఎవరు ఊరుకుంటారు. బిన్ లాడెన్ లాగా ఎక్కడ దాక్కున్నా పట్టుకొని మీపని చెప్తాం. సంవత్సర కాలంగా మీ చెంచా గాళ్లు ప్రభుత్వాన్ని పాలిస్తున్నారు. వాళ్లను అడ్డం పెట్టుకుని నడుపుతున్న స్లాటర్ హౌసులను వదిలిపెట్టం. మా దాడి వేరే విధంగా ఉంటది. కేసీఆర్‌ది మొదటినుంచి గొప్ప క్షమాగుణం. ఆయన క్షమించినా మేము క్షమించం. భేషరతుగా మహా న్యూస్ యాజమాన్యం కేసీఆర్, కేటీఆర్‌కు క్షమాపణ చెప్పాలి.

కాంగ్రెస్ ఏడాదిన్నర పాలన అన్ని రంగాల్లో విఫలమైంది. సాగునీళ్ల విషయంలో ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి అజ్ఞానులు. మంత్రులకు పాలన చేతకాక ప్రతిరోజు కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. సూర్యాపేట జిల్లాలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయి. వేసిన విత్తనాలు ఎండిపోతున్నాయి. రైతాంగం అప్పులపాలైతున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పే మాటలు చూస్తే నీళ్లు తెచ్చే పరిస్థితి లేదు. ఏ రాష్ట్రం కూడా ఎన్‌డీఎస్‌ఏ అనుమతుల కోసం ఎదురు చూడదు. రాజకీయ డ్రామాలు ఆపి వెంటనే కన్నేపల్లి పంపులు ఆన్ చేసి రైతులకు నీళ్లు అందించాలి. రైతులను గోస పెట్టి.. మేము మాత్రం సుఖపడుతామంటే ఊరుకోం. ఇకనైనా కేసీఆర్‌పై ఏడుపు ఆపి అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిద'ని జగదీష్ రెడ్డి అన్నారు.

## వాళ్లు గల్లీలో కుస్తీ .. ఢిల్లీలో దోస్తీ..



**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష బాధ్యతలు వదిలి.. శత్రుదేశంగా సొంత రాష్ట్రానికి నష్టం కలిగేలా చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. పక్క రాష్ట్రంలో రాష్ట్రానికి ఏమైనా సమస్య వస్తే అన్నీ పార్టీలు కలిసి వస్తాయన్నారు. తెలంగాణలో కూడా ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇవాళ గాంధీభవన్‌లో మంత్రి పొన్నం అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. అంతకు ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీలాగా వ్యవహరిస్తున్నాయని హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ప్రయోజనాల కోసం మీరు ఏం చేశారని, బాధ్యతారహితంగా వ్యహరించినందుకు మీకు ప్రజలు సున్నా సీట్లు ఇచ్చారని విమర్శించారు. రాబోయే కాలంలో మిమ్మల్ని ప్రజలు కనుమరుగు చేస్తారని విమర్శలు గుప్పించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుంది. విజయం కాంగ్రెస్ పార్టీదే అని చెప్పుకొచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఇప్పటి నుండి గ్రౌండ్ లెవెల్‌లో ప్రణాళిక ద్వారా ముందుకు పోవాలని సూచించారు. ఇదే సమయంలో జీహెచ్ఎంసీ ఎన్నికలకు కూడా ఇప్పటి నుండి సన్నద్ధం కావాలి అని అన్నారు.

ఉద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం..తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం నెల రోజుల్లోపు పడిపోతుందని పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని, ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర చేస్తూ ప్రభుత్వం నిలవదని శాపనార్థాలు పెట్టారని మంత్రి పొన్నం ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజల సంక్షేమాన్ని ముందుకు తీసుకుపోతుంటే.. ఉద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం బీఆర్ఎస్ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, ఆర్థిక సంక్షోభం ఉన్న తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆచరణలో చూపెడుతుందన్నారు.

త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీజులై 4వ తేదీన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను సక్సెస్ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క నియోజకవర్గం నుంచి జన సమీకరణ చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. దేవాలయ కమిటీలు, మార్కెట్ కమిటీలు ఖాళీగా ఉన్న ఇతర ఏ నామినేటెడ్ పదవులు త్వరలోనే భర్తీ పూర్తవుతుందన్నారు. ప్రభుత్వం, పార్టీ సమన్వయం చేసుకోవాలని, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. కాగా, మాజీ పీసీసీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్‌లో ఆయన చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తదితర నేతలు నివాళులర్పించారు.

## కొండా మురళి పిచ్చి మాటలు మానుకోవాలి

### : ఎమ్మెల్సీ వార్నింగ్

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):**కాంగ్రెస్ నేత కొండామురళినపై ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. కొండా మురళి పిచ్చిమాటలు మానుకోవాలని హెచ్చరించారు. క్రమశిక్షణ కమిటీ ముందుకు వచ్చి కొండా తప్పుడు సమాచారం ఇచ్చారని అన్నారు. షో కాజ్ నోటీసులు ఇస్తే మళ్లీ వెళ్లి తనను ఎవరూ పిలవలేదని అంటున్నాడని చెప్పారు. కొండా కుటుంబానికి క్రమశిక్షణ సంఘంపై కూడా విశ్వాసం లేదని అన్నారు. పార్టీలు మారలేదని చెప్పుకుంటున్న కొండా కుటుంబం అన్ని పార్టీలు మారారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 38 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీని బతికించానని కొండా చెప్పారని, అసలు ఆయనకు రాజకీయ జన్మ ఇచ్చింది టీడీపీ పార్టీ అని అన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన చరిత్ర కొండా మురళి కుటుంబానిది అని విమర్శించారు. కులాన్ని అడ్డం పెట్టుకుని కొండా మురళి రాజకీయ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. అన్ని పార్టీలను ఆయన తిడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ పార్టీ వస్తే ఆ పార్టీలోకి కొండా మారుతాడన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అయినా కేసీఆర్ కొండాకు టికెట్ ఇవ్వలేదని అన్నారు. ఇదిలా ఉంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన నేతలపై కొండా ఇటీవల సంచలన ఆరోపణలు చేశారు. దీంతో ఆ నేతలంతా హైకమాండ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా మురళి, బీఆర్ఎస్ నుండి వచ్చిన నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది.

## కాసేపట్లో నిన్ను లేపేస్తాం.. ఎంపీ రఘునందన్‌కు మరోసారి బెదిరింపు కాల్

మొదటి పేజీ తరువాయి



దీంతో ఆయన అనుచరులు ఆందోళనకు గురయ్యారు.

ఎంపీ అనుచరులు ఫోన్ చేసిన వ్యక్తితో మాట్లాడారు. ఎక్కణ్నుంచి కాల్ చేస్తున్నారని అడగగా.. "మావోయిస్టులు మధ్యప్రదేశ్ నుంచి బయలుదేరారు. రాత్రి 12 గంటల వరకు సార్ ఎక్కడ ఉంటే అక్కడికి చేరుకుంటారు.. సార్ ను జాగ్రత్తగా ఉండమని చెప్పండి" అని చెప్పాడు. ఆగంతకుడి బెదిరింపు కాల్ గురించి ఎంపీ రఘునందన్ రావు.. పోలీసులకు సమాచారం అందించారు. దుండగుడు +912143352974 అనే నంబర్ నుంచి ఫోన్ కాల్ చేసినట్లు డీజీపీ, సంగారెడ్డి ఎస్పీ కి ఫోన్ లో సమాచారం అందించారు.

తెలంగాణ డీజీపీతో పాటు సంగారెడ్డి, మెదక్ ఎస్పీలకు రఘునందన్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. జూన్ 26న తెలంగాణ ప్రభుత్వం భద్రతను పెంచింది. రఘునందన్ టూర్లలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

## భారత్ ట్రకోమా రహిత దేశం.. WHO ప్రకటించింది



**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):** భారత్ ట్రకోమా రహిత దేశమని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ గుర్తుచేశారు. భారత్ ట్రకోమా రహిత దేశంగా మారడంలో కృషి చేసిన అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. భారత్ బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ అయిన ట్రకోమా రహిత దేశంగా అవతరించిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలో ప్రధాని మోదీ ఆ విషయాన్ని ఆదివారం తన మన్ కీ బాత్‌లో గుర్తుచేశారు.

ఆదివారం ప్రధాని మోదీ 123వ మన్ కీ బాత్ ఎపిసోడ్ ప్రసారమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 21న జరిగిన యోగాడే కార్యక్రమంలో దేశంలోనేగాక ప్రపంచవ్యాప్తంగా లక్షలమంది పాల్గొన్నారని అన్నారు. దాదాపు పదేళ్ల క్రితం మొదలైన ఈ కార్యక్రమం ఏటేట మరింత విస్తరిస్తోందని చెప్పారు. చాలామంది యోగాను తమ జీవితంలో భాగం చేసుకుంటున్నారని తెలిపారు.

50 ఏళ్ల క్రితం దేశంలో ఎమర్జెన్సీ విధించిన వాళ్లు రాజ్యాంగాన్ని హత్య చేయడంతోపాటు న్యాయ విభాగాన్ని బానిసగా మార్చుకోవాలనుకున్నారని ప్రధాని మోదీ విమర్శించారు. నాడు జార్జిఫెర్నాండెజ్‌ను సంకెళ్లతో బంధించారన్నారు. కానీ భారత ప్రజలు శక్తిమంతమైన వారు కావడంతో ఎమర్జెన్సీ తొలగిపోయిందని చెప్పారు. దానిని విధించినవారు ఓడిపోయారని గుర్తుచేశారు.

మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబూ జగ్జీవన్ రామ్ లాంటి నేతల ప్రసంగాలను మోదీ వినిపించారు. ఎమర్జెన్సీపై పోరాడిన వారిని కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఫుట్‌బాల్ ఆటగాళ్లకు కేంద్రంగా బోడోల్యాండ్ మారిందని అభినందించారు. వారు పరిమిత వనరులతోనే సాధన చేసి అద్భుతంగా రాణిస్తున్నారని అన్నారు.

దేశంలోని చిన్నారులకు వారు ఆదర్శంగా మారారని కొనియాడారు. ఫిట్‌నెస్ కాపాడుకోవడానికి, ఊబకాయం తగ్గించుకోవడానికి ఆహారంలో నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించుకోవాలని సూచించారు. అదేవిధంగా మేఘాలయ ఎరీసిల్క్‌కు జీఐ ట్యాగ్ లభించిందని చెప్పారు. పురుగులను చంపకుండా వస్త్రాన్ని తయారు చేయడం దాని ప్రత్యేకతని తెలిపారు.

ఇక ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాలో బౌద్ధ క్షేత్రాలకు విదేశాల్లో అత్యంత ప్రాధాన్యం ఉందని చెప్పారు. అందరూ తమతమ ప్రాంతాల్లోని బౌద్ధ క్షేత్రాలను ఒక్కసారైనా సందర్శించాలని సూచించారు. అదేవిధంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లాకు ప్రధాని అభినందనలు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ దేశ చరిత్రలో అమానుష చర్య.. మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):**ఫోన్ ట్యాపింగ్ కేసు పై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం మహా న్యూస్ రౌండ్ టేబుల్ సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని అన్నారు. ఛానల్‌పై గుండాలు, రౌడీల్లా దాడి దుర్మార్గమని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌తో ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీఆర్ఎస్ నేతల పన్నాగం పన్నారు. రాజకీయ నాయకులు సినీతారలు, జడ్జీలు, మహిళా ఐఏఎస్ అధికారులు, చివరకు సొంత పార్టీ నేతల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్‌లు చేయడం అనేది దేశ చరిత్రలో అమానుష చర్య. రాజకీయ నేతల అడుగులకు మడుగులు ఒత్తే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రభాకర్ రావును వెసులుబాటు కోసం ఫోన్ ట్యాపింగ్ కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌తో వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు ఎవరిచ్చారని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌కి బాధ్యులు ప్రభాకర్, రాధాక్రిష్ణ మాత్రమే కాదు.. అప్పటి సీఎం, మంత్రివర్గం, అధికారులు, డీజీపీ, లీగల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, హెూంసెక్రటరీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## 40 ఏళ్ల పసుపు బోర్డు కలను మోదీ సర్కారు నెరవేర్చింది

మొదటి పేజీ తరువాయి

నిజామాబాద్‌లో పసుపుబోర్డు ఏర్పాటుతో అక్కడి పసుపుకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందన్నారు కేంద్రమంత్రి అమిత్‌షా. ఆదివారం నిజామాబాద్‌లో పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించారు అమిత్‌షా.ఈ సందర్భంగా మాట్లాడిన అమిత్‌షా..నిజామాబాద్ ప్రజల 40యేళ్ల పసుపు బోర్డు కలను ప్రధాని మోదీ సర్కార్ నెరవేర్చిందన్నారు.

బోర్డు ఏర్పాటుతో తెలంగాణ పసుపు రైతులకు ప్రధానిమోదీ పసుపుబోర్డును కానుకగా ఇచ్చారు. బోర్డు ఏర్పాటుతో పసుపు రైతుల జీవితం మారుతుందన్నారు. ర్డు ఏర్పాటుతో నిజామాబాద్‌పసుపుకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తుందన్నారు. బోర్డు ఆధ్వర్యంలో ప్యాకింగ్,బ్రాండింగ్, మార్కెటింగ్,ఎక్స్‌పోర్టు జరుగుతుందని అన్నారు అమిత్‌షా.

పసుపు ప్రాచీన కాలంనుంచి మన జీవన విధానం ఓ భాగం..యాంటీవైరల్, యాంటీ సెప్టిక్ గా పసుపు పనిచేస్తుందన్న అమిత్‌షా..పసుపు ఉత్పత్తిలో ఉమ్మడి నిజామాబాద్‌జిల్లా దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు.

పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్న కేంద్రమంత్రి అమిత్ షా..నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటుకోసం ఎంపీ అర్వింద్?కేంద్రంతో గట్టిగా కొట్లాడారని గుర్తుచేశారు. బోర్డు ప్రారంభించిన తర్వాత పసుపు రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు కేంద్ర మంత్రి అమిత్ షా. అనంతరం పసుపు ఉత్పత్తులను పరిశీలించారు.

జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాలపై కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడారు. పాకిస్తాన్ ఆటంబాంబు వేస్తామని బెదిరించింది. మన సైన్యం శత్రుభూభాగంలోకి చొచ్చుకెళ్లి చిత్తు చేసింది. పాకిస్తాన్ లోని ఉగ్రస్థావరాలతోపాటు.. కీలక టెర్రరిస్టులను మట్టుబెట్టామన్నారు అమిత్ షా.

మరోవైపు దేశంలోని నక్సలిజంపై మాట్లాడిన అమిత్ షా.. నక్సలిజాన్ని తుదముట్టిస్తామన్నారు. సరెండర్ అవండి లేదంటే.. అంతమే అని హెచ్చరించారు. ఆదివాసీల పేరుతో మావోయిస్టులు విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు. నక్సలైట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలు జరిపింది. మేం కాంగ్రెస్ మాదిరి కాదు.. ఆయుధాలు వదిలితేనే చర్చలు జరుపుతామన్నారు. ఆయుధాలు పట్టుకున్నోళ్లతో ఎట్టి పరిస్థితుల్లో చర్చలు ఉండవని అన్నారు కేంద్ర మంత్రి అమిత్ షా. దశాబ్దాలుగా ఆదివాసీలను అభివృద్దిని మావోయిస్టులను అడ్డుకుంటున్నారని అమిత్ షా అన్నారు.

## ఆరోగ్య శాఖ ఉద్యోగులకు భారీ గుడ్ న్యూస్

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):**తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య శాఖ ఉద్యోగులకు భారీ గుడ్ న్యూస్ తెలిపింది. వైద్యారోగ్యశాఖలో పని చేస్తున్న ఉద్యోగులను మరో ఏడాది పొడగిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. వివిధ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పని చేస్తున్న దాదాపు 16,448 మంది ఉద్యోగులను మరో ఏడాదికి పొడగించారు. వీరిలో 4,772 పోస్టుల కాంట్రాక్ట్ బేస్డ్, 8,615 ఔట్ సోర్సింగ్ విధానంలో, 3,056 పోస్టుల గౌరవ వేతన పద్ధతిలో, 5 పోస్టులు MTS ప్రాతిపదికన పని చేస్తున్న ఉద్యోగులకు ఈ ఉత్తర్వులు వర్తించనున్నాయి. ఈ మేరకు ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా ప్రకటన జారీ చేశారు.

## వరంగల్ నేతల వ్యవహారంలో క్రమశిక్షణ కమిటీ చర్యలు.. చిట్ చాట్‌లో టీపీసీసీ చీఫ్ కీలక విషయాలు



**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):**జూబ్లీహిల్స్‌లో ఎన్నిక ఎప్పుడు జరిగినా మేము గెలుస్తామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ధ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి వారిని గుర్తిస్తామని ఆయన అన్నారు. గాంధీ భవన్‌లో జూలై 4 న పీఏసీ సమావేశం ఉంటుందని, అనంతరం పీసీసీ విస్తృత స్థాయి మీటింగ్ ఉంటుందని చెప్పారు. అదే రోజు సాయంత్రం ఎల్బీ స్టేడియంలో గ్రామస్థాయి నేతలతో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎల్బీ స్టేడియం సభ కి 15,000 మంది హాజరవుతారని, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కమిటీ మీటింగ్‌లో భాగంగా ఈ సభ ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. వరంగల్ నేతలు వ్యవహారంలో క్రమశిక్షణ కమిటీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

దివంగత కాంగ్రెస్ నేత డి శ్రీనివాస్ జీవితాంతం సెక్యూలరిస్టుగా ఉన్నారని, అలాంటి నేత విగ్రహాన్ని బీజేపీ నాయకుడితో ఓపెన్ చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను డీఎస్ ఒప్పుకోరని తెలిపారు. బీజేపీ నాయకుడితో విగ్రహం ప్రారంభిస్తే ఆయన ఆత్మ క్షోభిస్తోందని అన్నారు. డీఎస్ విగ్రహానికి ప్లేస్ ఇచ్చింది రాష్ట్ర ప్రభుత్వం.. కానీ కాంగ్రెస్ నాయకులకు ఎవరికి ఆహ్వానం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన బీజేపీ లో ఏనాడూ లేడు.. కొన్ని కారణాల వల్ల ఆయన బీఆర్ఎస్‌లో జాయిన్ అయ్యారని తెలిపారు. కాంగ్రెస్ దివంగత నేత ముఖేష్ గౌడ్ విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

## ఒక్క పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా? - కేటీఆర్

**న్యూస్ డెస్క్, 29 జూన్ (కెరటం న్యూస్):**కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ టూరు, పసుపు బోర్డు ప్రారంభోత్సవం పై గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు కౌంటర్ ఇచ్చారు. అసలు ఒక్క పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా అంటూ నిలదీశారు. ఇదే సంవత్సరం జనవరి 14వ తేదీన నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ హెూటల్ లో ఢిల్లీ నుంచి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ వర్చువల్ గా పసుపు బోర్డును ప్రారంభించేసారని గుర్తు చేశారు.



ఇప్పుడు మళ్లీ హెూం శాఖ మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని చురకలు అంటించారు. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం చేపట్టిన బనకచర్లకు నదుల అనుసంధానం ముసుగులో కేంద్రం బంగారు బాటలు వేయడం, గోదావరిపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాయడం కాదా ? అంటూ అమిత్ షాను నిలదీశారు.

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణకు అన్యాయమే జరుగుతోందని.. మండిపడ్డారు. అలాంటి బిజెపి... తెలంగాణ రాష్ట్రంలో ఎప్పటికీ కూడా అధికారంలోకి రాదు రాలేదని తేల్చి చెప్పారు కేటీఆర్. కాంగ్రెస్ పట్ల... మోడీ ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తోందని కూడా సెటైర్లు పేల్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ అవినీతిపై.. కేంద్రం విచారణ చేపట్టాలని కూడా డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా కు పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఏఈ అందించిన లేఖ ప్రకారం తహసిల్దార్ ద్వారా ఇసుక కూపన్ జారీ

## స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ



**ఖమ్మం బ్యూరో, 29 జూన్ (కెరటం న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మండలంలో చిన్న మండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇంగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిడు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజి చార్జిలు ఉండవని అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్ధిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్యవేక్షిస్తారని, లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు.ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దేశంలో బిజెపి కులాల మతాల మధ్య చిచ్చు పెడుతుంది

## కెసిఆర్ నియంత పోకడల వల్లనే ప్రజల బుద్ధి చెప్పారు

## కాంగ్రెస్ తీరు మారకుంటే మూల్యం చెల్లించక తప్పదు

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు.






**చింతకాని, 29 జూన్ (కెరటం న్యూస్):** దేశంలో బిజెపి ప్రభుత్వ కులాల మతాల మధ్య అలజడులు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు తెలిపారు ఆదివారం మండల పరిధిలో చింతకాని రాయల వీరయ్య భవనంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి చేస్తున్న విధానాలను రైతులు కావచ్చు పేద ప్రజలకు కావచ్చు ఎలాంటి వారిని రోడ్డును పడేసి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ ఆస్తులను అమ్ముతున్నారని ఆయన మండిపడ్డారు. బిజెపి విధానాలను అరికట్టాలంటే ఎర్రజెండా పార్టీలు మాత్రమే వారికి దీటుగా సమాధానం చెప్పగలరని ఆయన తెలిపారు. రైతు చట్టాలను వ్యతిరేకిస్తూ వాటిని రద్దుచేసి దేశానికి అన్నం పెట్టే రైతన్నలను రోడ్డును పడేస్తున్న దుస్థితి ఈ బీజేపీ ప్రభుత్వంలో కొనసాగుతుందన్నారు అంతేకాకుండా రాష్ట్రంలో కూడా గతంలో 9 సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వం కూడా ఇలాంటి విధానాలనే అవలంబించడం వల్లే ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఈరోజు ఇంట్లో కూర్చోబెట్టారన్నారు. నియంత పోకోడలు అలవాటు చేసుకున్న ఏ ప్రభుత్వాలుకైన ప్రజలు తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. కెసిఆర్ అనుసరించిన విధానాలను 9 సంవత్సరాల కాలంలో కొత్త పింఛన్లు గాని, కొత్త రేషన్ కార్డులు, గాని కొత్త గృహాలు, కానీ ఇవ్వకపోవడమే పేద ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారం దక్కించుకుందన్నారు. ఇచ్చిన హామీలలో మహిళలకు బస్సు సౌకర్యం తప్ప ఎక్కడ కూడా వారిచ్చిన ఆరుగారంటీలో అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి ప్రభుత్వాలు నమ్మి ప్రజలు మోసపోయారని ఆయన అన్నారు. ఇలాంటి నియంత విధానాలు అవలంబించే ప్రభుత్వాలను ప్రజల మట్టికరిస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, తోటకూరి వెంకట నరసయ్య, మడుపల్లి కిరణ్ బాబు, దేశ బోయిన ఉపేందర్ మాదినేని రవి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నెల్లూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సర్దార్ పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శిగా పెంటయ్య



**హైదరాబాద్ బ్యూరో, 29 జూన్ (కెరటం న్యూస్):** మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పదవులకు ఉత్సాహభరిత వాతావరణంలో సజావుగా, పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగాయి. హైదరాబాద్ జలవిహార్ ప్రాంగణంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం అత్యున్నత నిర్ణాయక మండలి అయిన అపెక్స్ కౌన్సిల్ ఆధ్వర్యాన నియమింపబడిన కమిషన్ ఈ ఎన్నికలను ప్రజాస్వామిక పద్ధతిలో, అందరికి ఆమోదయోగ్యంగా జరిపించడం జరిగింది. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా సర్ధార్ పుటం పురుషోత్తమ రావు పటేల్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది పెంటయ్య పటేల్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా కంచె సత్యనారాయణ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఎన్నికల ప్రధానాధికారిగా ఐపీఎస్ మాజీ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణ, ఆయనతో పాటు ఐఆర్ఎస్ రిటైర్డ్ అధికారి మంగపతిబాబు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎర్రా నాగేంద్రబాబు,న్యాయ సలహాదారులు సీనియర్ అడ్వకేట్లు ఊసా రఘు, లవంగాల అనిల్ వ్యవహరించారు. సంఘం అధ్యక్షులుగా పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శిగా పెంటయ్య, కోశాధికారి సత్యనారాయణల చేత ఎన్నికల ప్రధానాధికారి లక్ష్మీనారాయణ ప్రమాణం చేయించి, పత్రాలు అందజేశారు. సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులుగా వేణుగోపాల్ పటేల్, డాక్టర్ జే.ఏన్. వెంకట్ పటేల్, చల్లా హరిశంకర్ పటేల్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా బండి పద్మక్క పటేల్ ను అపెక్స్ కౌన్సిల్ నియమించి, వారికి పత్రాలు అందజేయడం జరిగింది.ఎన్నికైన, నియమితులైన వారిని పలువురు శాలువాలతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# హౌసింగ్ సొసైటీలో 975 మందికి సభ్యత్వం




**ఖమ్మం బ్యూరో, 29 జూన్ (కెరటం న్యూస్):** ఆదివారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశం టీజీఓ భవనం నందు జిల్లా అధ్యక్షులు కట్ట కిషోర్ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో సొసైటీ కి చిందిన పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ.. రాజీవ్ స్వగృహ ప్లాట్స్ అలాట్మెంట్ మిగిలి పయిన పనినీ ఏ విధంగా చేయాలి హైదరాబాదు స్థాయిలో ఖమ్మం జిల్లాలో గెజిటెడ్ ఉద్యోగాలకు గేటెడ్ కమ్యూనిటీ స్థాయిలో ఈ ఫ్లాట్స్ ని నిర్మించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా మొత్తం ఫ్లాట్స్ 576 ఫ్లాట్స్ కలిగి ఉన్నవి అందరిలో 1150 అడుగులతో తో 288 ఫ్లాట్స్ 1450 అడుగుల తో 288 ఫ్లాట్స్ ఉన్నాయి.. ఇప్పటివరకు హౌసింగ్ సొసైటీలో 975 మంది మెంబర్షిప్ తీసుకోవడం జరిగింది. తీసుకున్న సభ్యులు వచ్చే నెల 10వ తారీఖు లోపు ఖమ్మంలోని ఎన్ ఎస్ టి రోడ్ లో ఉన్న ఎస్బిఐ బ్యాంకు లో 2 లక్షల రూపాయలు ఇనిషియల్ గా డిపాజిట్ చేయవలెను అలా చేసిన 576 మందికి మాత్రమే ఫ్లాట్స్ కలిగి ఉంటారు.. 576 ఫ్లాట్స్ వరకే రెండు లక్షల రూపాయల డిపాజిట్ అమౌంటు తీసుకోవడం జరుగుతుంది ఆ తీసుకున్న సభ్యులు వారి ఏ ప్లాటు కావాలో తెలియజేస్తే అంతకుమించి ఉంటే లాటరీ ద్వారా ఫ్లాట్స్ అదేవిధంగా అపార్ట్మెంట్లో ఫ్లాట్స్ అలాట్మెంట్ చేయడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిజిఓ జిల్లా అధ్యక్షులు ఖమ్మం జిల్లా ఎంప్లాయ్ జేఏసీ కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మరియు ఖమ్మం జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ రావు అదేవిధంగా టి జి ఓ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ హౌస్ బిల్లింగ్ సొసైటీ ట్రెజరర్ రమేష్ డైరెక్టర్స్ మహేష్ బాబు సుధారాణి డాక్టర్ సంజయ్ అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్స్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో నూతనంగా టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ గంగవరపు బాలకృష్ణ జెడ్ జయపాల్ అన్నలకు ఖమ్మం జిల్లా టీజీవో జిల్లా పక్షాన ఘన సన్మానం చేయడం జరిగింది.



# కోట వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

## డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం టౌన్, 29 జూన్ (కెరటం న్యూస్):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారి గా పనిచేస్తూ, ఈ నెల 30వ తేదీన ఉద్యోగ పదవీ విరమణ చేయుచున్న రామన్నపాలెం బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి కోట వెంకటేశ్వర్లు రిటైర్మెంట్ ఫంక్షన్ ఈరోజు మధిర లోని రెడ్డీ ఫంక్షన్ హాల్ లో, తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ మనం ఉద్యోగం లోకి వచ్చిన రోజే మన రిటైర్మెంట్ తేదీ కూడా నిర్ణయించబడుతుంది, ఈ మధ్యకాలంలో మనము ఏ విధమైన సేవలు అందించామో అదే మన చరిత్రగా ఉంటుంది. కోట వెంకటేశ్వర్లు ఏ స్థాయిలో ఉన్న విద్యార్థుల సంక్షేమం కొరకు నిరంతరం పాటు పడ్డారని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పేపర్స్ మొత్తం వారం రోజుల్లోగా పూర్తి చేసి వారికి అందిస్తామని, రిటైర్మెంట్ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని చెప్పారు. కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, కోట వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగిగా మరియు వసతి గృహ సంక్షేమ అధికారిగా చాలా బాగా పనిచేశారని, పిల్లలను కన్న బిడ్డల్లా చూసుకున్నారని, వృత్తి ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించారని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో మధిర సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కొత్త.వెంకటేశ్వరరావు , మహబూబాబాద్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి, శివ భాస్కర్, టీఎన్జీవోస్ సత్తుపల్లి అధ్యక్షుడు సిహెచ్.కృష్ణ , హాస్టల్ వెల్ఫేర్ ఫోరం వైస్ ప్రెసిడెంట్ ఎస్.వెంకట్ రెడ్డి , జాయింట్ సెక్రెటరీ ఆర్.నాగరాజు, ఆఫీస్ సూపర్నెంట్ వెక్కిరాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అస్లాం ఖాన్, వసతి గృహ సంక్షేమ అధికారులు, శరత్ బాబు, అంజి బాబు, ధనలక్ష్మి, ప్రభాకర్, సలీం, వెంకటేశ్వర్లు, మరియమ్మ, జానీ బేగం, రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, నాగరాజు, రమేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలోనే మున్నూరు కాపులకు పెద్దపీట..

## ఎంపీ వద్దిరాజు ఉత్తేజిత ప్రసంగం





**హైదరాబాద్ బ్యూరో, 29 జూన్ (కెరటం న్యూస్):** ఐకమత్యమే బలం అని, అవసరమైన ప్రతి సందర్భంలో కూడా మరింత ఐక్యత ప్రదర్శిస్తూ ముందుకు సాగాలని మున్నూరుకాపు ప్రముఖులు పిలుపునిచ్చారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవులకు హైదరాబాద్ జలవిహార్ ప్రాంగణంలో ఆదివారం ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన అనంతరం జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జోగు రామన్న, ఎన్నికల ప్రధానాధికారిగా వ్యవహరించిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణ, సంఘం అత్యున్నత నిర్ణాయక మండలి అపెక్స్ కౌన్సిల్ సభ్యులు సీ.విఠల్, రౌతు కనకయ్య, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, మీసాల చంద్రయ్య, పటేల్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రముఖులు డాక్టర్ పీఎల్ఎన్ పటేల్ తదితర ప్రముఖులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులు చూపిన ఐక్యతను, శక్తిని స్ఫూర్తిగా తీసుకుని మున్నూరుకాపులం ముందుకు సాగుదామన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో మున్నూరుకాపులు బీఆర్ఎస్ నుంచి 10మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయితే, కాంగ్రెస్ నుంచి 2023లో ఒక్కరు మాత్రమే ఎన్నికయ్యారని తెలిపారు. గత 75ఏండ్లలో మున్నూరుకాపు మంత్రి లేని కేబినెట్ ఇదొక్కటేనని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. కులగణన సందర్భంగా పాలకులు మున్నూరుకాపు జనాభాను తక్కువ చేసి చూపడం కూడా ఒక కుట్రేనని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. మనమందరం వివిధ సంఘాలుగా కాకుండా అపెక్స్ కౌన్సిల్ పొందుపర్చిన రాజ్యాంగం ప్రకారం"ఒకే కులం-ఒకే సంఘం"నినాదంతో ముందుకు సాగడం ద్వారా మరింత ఐకమత్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు. సంఘం మాజీ అధ్యక్షుడు కొండా దేవయ్య అనవసరమైన వాదనతో రాజ్యాంగానికి విరుద్ధంగా వేరుపడడం విచారకరమని ఎంపీ వద్దిరాజు చెప్పారు. అపెక్స్ కౌన్సిల్ అత్యున్నత నిర్ణాయక మండలి అని, ఇదే సుప్రీం అని, దాని నిర్ణయాలే ఫైనల్ అని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. భవిష్యత్తులో మున్నూరు కాపులంతా ఒకే గొడుగు కిందకు వస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మన పిల్లలను బాగా చదువిస్తూ, వ్యాపార రంగంలో అడుగుపెట్టి ఆర్థికంగా బలపడుతూ రాజ్యాధికారం దిశగా అడుగులేద్దామని, ఇందుకు ఐకమత్యంతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. మనం గతంలో అనుకున్న మాదిరిగా హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ జరిపి మున్నూరుకాపుల సంఘటిత శక్తిని లోకానికి చాటి చెబుదామని ఎంపీ వద్దిరాజు చెప్పారు. మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ, మన జనాభాను తక్కువ చేసి చూపించడం రాజకీయంగా అణచివేయాలని కుట్ర పన్నారన్నారు. మంత్రిమండలిలో మున్నూరుకాపు వారికి చోటివ్వక పోవడం బాధాకరమని చెప్పారు. అపెక్స్ కౌన్సిల్ సభ్యులు సీ.విఠల్ మాట్లాడుతూ, సంఘం ఎన్నికలు గొప్పగా, ప్రజాస్వామ్య యుతంగా జరిగాయన్నారు. అపెక్స్ కౌన్సిల్ రూపొందించిన నియమ నిబంధనలు (బై లా) దేశ ప్రజలకు భారత రాజ్యాంగం మాదిరిగా మున్నూరు కాపులకు రాజ్యాంగం వంటిందన్నారు. మన సంఘాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్మించుకుంటూ, బలోపేతం చేసుకుంటూ హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ జరుపుకుందామని తెలిపారు. అపెక్స్ కౌన్సిల్ సభ్యులు రౌతు కనకయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో అత్యధిక జనాభా మున్నూరుకాపులదేనని స్పష్టం చేశారు. నిబద్ధతతో పని చేసుకుంటూ ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చని, త్వరలో రాజకీయ తరగతులు కూడా నిర్వహించుకుని రాజ్యాధికారం సాధించుకునే దిశగా వడివడిగా అడుగులేద్దామన్నారు. స్వర్గీయ బొజ్జం నర్సింహులు రాసిన "మున్నూరుకాపు కుల అధ్యయనం 1920-67 పుస్తకాన్ని ఎంపీ రవిచంద్ర, ఐపీఎస్ మాజీ అధికారి జే.డీ. లక్ష్మీనారాయణలకు కనకయ్య బహుకరించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ఐక్యత, సత్తా చూపించాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాజ్యాధికారం అందుకునేందుకు మనం మొదట ఆర్థికంగా మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. సరైన ప్రణాళిక, కార్యాచరణతో ముందుకు సాగితే విజయమే మనదేనన్నారు. ఈ సందర్భంగా పటేల్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్ ప్రముఖులు డాక్టర్ పీఎల్ఎన్ పటేల్ మాట్లాడుతూ, ఈ ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయని, 33జిల్లాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్న ఈ ప్రక్రియ కన్నుల పండువగా జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు పటేల్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్ ప్రముఖులు అందించిన చేయూతను ఎంపీ రవిచంద్ర, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు విఠల్, కనకయ్య, మీసాల చంద్రయ్య, ఎన్నికల ప్రధానాధికారి జే.డీ.లక్ష్మీనారాయణ, అధికారులు మంగపతి బాబు, ఎర్రా నాగేంద్రబాబు, ఊసా రఘు, లవంగాల అనిల్ తదితర ప్రముఖులు కొనియాడారు.



# చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం పెరగాలి

### సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు




**ఖమ్మం టౌన్, 29 జూన్ (కెరటం న్యూస్):** చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం పెరగాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు జరిగిన రాజకీయ శిక్షణ తరగతులలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు గతితార్కిక భౌతికవాదం క్లాసును బోధించారు. రెండవ క్లాస్ ను సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు బండారు రమేష్ మతం మతోన్మాదం క్లాసును బోధించారు. ఈ క్లాసులకు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా నడవడం లేదు కేంద్రంలో అయినా రాష్ట్రంలో అయిన కొన్ని వేల కోట్లు డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నికలలో ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఇంకా అనేక ఎన్నికలలో ఇలా డబ్బులు ఖర్చు పెట్టి గెలుస్తా ఉన్నారు. ఇప్పుడు ప్రస్తుతం కేంద్రంలో మతోన్మాదులు పరిపాలిస్తున్నారు. ప్రజలలో మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలలో మత చిచ్చులు పెడుతున్నారు. ముఖ్యంగా ముస్లింల పైన దళితుల పైన అనేక రకాల దాడులు జరుగుతా ఉన్నాయి. మనిషి ఏం తినాలి ఏ బట్ట కట్టాలి కూడా వాళ్లే చెప్తున్నారు మనం తినే ఆహారం మీద కూడా మత దాడి జరుగుతా ఉంది. కాబట్టి ప్రజలందరూ కూడా మతాలు రెచ్చగొట్టే వాదులను తరిమి కొట్టాలని భారతదేశం అంటే హిందూ ముస్లింసు బాయ్ బాయ్ అని పిలుచుకునే దేశం కలిసి మెలిసి ఉండే దేశం. భిన్న మతాలు భిన్న కులాలు కలిగిన దేశం వీళ్ళ మధ్య గొడవలు సృష్టించి ప్రయోజనాల పొందాలనుకునే వాళ్లను చట్టసభలలో లేకుండా చేయాలి అప్పుడే ఈ దేశ భవిష్యత్తుని లౌకిక తత్వాన్ని కాపాడుకోగలుగుతాం. కాబట్టి ప్రజలందరూ కూడా చైతన్యవంతంగా ఉండాలని కమ్యూనిస్టులను చట్టసభలలో ఎన్నుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, యర్రా గోపి,పత్తిపాక నాగ సులోచన, షేక్ సైదులు, షేక్ హిమామ్, శీలం వీరబాబు, యర్రా మల్లికార్జున్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు షేక్ ఖాసిం, పోతురాజు జార్జి, సారంగి పాపారావు, యర్రా నగేష్, షేక్ బాబు, చీకటిమల్ల శ్రీనివాసరావు, వేల్పుల నాగేశ్వరరావు, పాశం సత్యనారాయణ, గబ్బేటి పుల్లయ్య, షేక్ అమీనా, కన్నేకంటి శ్రీనివాసచారి, పాల్గొన్నారు.



# "చేతులు మట్టిలో - హృదయం భారత దేశంతో"

## సీఐఓ దేశవ్యాప్తంగా ఉద్యమం




**ఖమ్మం టౌన్, 29 జూన్ (కెరటం న్యూస్):** చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ( సిఐఓ) దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేక పర్యావరణ ఉద్యమాన్ని ప్రారంభించింది. దీని పేరు "చేతులు మట్టిలో – హృదయం భారతదేశంతో". ఈ ఉద్యమం కింద 2025 జూన్ 25 నుంచి జూలై 26 వరకు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది పిల్లలతో 10 లక్షల చెట్లు నాటించి వాటిని సంరక్షించడం సిఐఓ లక్ష్యంగా పెట్టుకుందని జమాఅతె ఇస్లామీ హింద్ ఖమం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అన్నారు . జమాఅతె ఇస్లామి హింద్ స్థానిక కార్యాలయంలో పిల్లలతో కలిసి ఉద్యమ లోగో మరియు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇస్లామిక్ విలువల ఆధారంగా పిల్లల సమగ్ర వికాసాన్ని లక్ష్యంగా పెట్టుకున్న జాతీయ సంస్థ అయిన సిఐఓ , ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత వంటి విలువలు బాల్యంలోనే అలవడాలి అని విశ్వసిస్తుంది. చెట్లు నాటడం ద్వారా పిల్లల్లో దేశభక్తి, పర్యావరణ భద్రత, సేవా భావం పెరుగుతాయని ఈ ఉద్యమం నమ్ముతుంది. ఈ ఉద్యమం వెనుక ఉన్న ఆలోచన స్పష్టంగా ఉంది – భూమి వేడెక్కుతోంది, వృక్షావృక్షాలు తగ్గిపోతున్నాయి, గాలి నాణ్యత దిగజారుతోంది. వనాలు మాయమవుతుండటం వలన వాతావరణ మార్పులకు మన రక్షణ తగ్గిపోతోంది. ఈ పరిస్థితుల్లో పిల్లలు మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించగలరని సిఐఓ నమ్ముతుంది. చెట్టు నాటినప్పుడు అది పిల్లలకు జీవితాంతం బాధ్యత, ప్రేమ, సహనతను నేర్పే ఒక గొప్ప పాఠమవుతుంది. ఈ ఉద్యమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పిల్లలు తమ పాఠశాలలు, మదర్సాలు, మసీదులు, పార్కులు మరియు ఇంటి ముందు చెట్లు నాటనున్నారు. ప్రతీ చిన్నారి తన చెట్టుకు ఒక పేరు పెట్టి, దానిని స్నేహితులాగా సంరక్షించేందుకు ప్రోత్సహించబడతాడు అన్నారు ఈ ఉద్యమానికి మద్దతుగా గ్రీన్ ప్లెడ్జ్, శుక్రవారం నాడు ప్రసంగం ద్వారా ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించును , కళా పోటీలు, కవితల పోటీలు, స్టోరీ టెల్లింగ్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. పిల్లలు తమ ప్రయత్నాలను వీడియోలు, రీల్స్ రూపంలో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తాము. ఈ ఉద్యమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి సిఐఓ ప్రభుత్వ విభాగాలతో కలిసి పని చేస్తోంది. ఆరోగ్యవంతమైన మొక్కల్ని ఉచితంగా అందించడం, నాటేందుకు స్థలాలు గుర్తించటం, మొక్కల రకాలు మరియు జంతు జీవంపై విద్యా వనరులు అందించడం, మొక్కల సంరక్షణకు అవసరమైన సహకారం ఇవ్వడం వంటి అంశాల్లో భాగస్వామ్యం చేసుకుంటోంది. పిల్లల ఉత్సాహాన్ని పెంచేందుకు, ఈ ఉద్యమంలో భాగంగా కొన్ని స్ఫూర్తిదాయక నినాదాలు ప్రకటించబడ్డాయని అన్నారు.

"ప్రతి చిన్నారి చెట్టు నాటితే – పచ్చదనంతో ప్రపంచం వికసిస్తుంది!"

"ఒక ఆకుతో నవ్వండి – ప్రతి రోజు పచ్చదనంతో నిండిపోతుంది!"

చెట్టు నాటండి – భూమిని రక్షించండి – గర్వంగా జీవించండి!

చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ అందరిని – విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు మరియు మతపరమైన నాయకులని ఈ ఉద్యమంలో పాల్గొని మీరు కూడా "ట్రీ హీరో" మరియు "గ్రీన్ చాంపియన్" గా మారండని విజ్ఞప్తి చేస్తామని అన్నారు

జిల్లా వ్యాప్తంగా మీడియా సంస్థలు, విద్యా సంస్థలు, పౌరసంఘాలు మరియు పర్యావరణ కార్యకర్తలు ఈ ఉద్యమానికి తోడ్పాటు అందించాలని సిఐఓ కోరుతోంది. ఒక్కో చిన్నారి ఒక్క చెట్టు నాటినా – 10 లక్షల చెట్లు దేశాన్ని పచ్చగా మార్చగలవు. చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సిఐఓ) అనేది చిన్నారుల కోసం, చిన్నారుల ద్వారా, పెద్దల పర్యవేక్షణతో నడిచే జాతీయ స్థాయి సంస్థ. ఇది ఇస్లామిక్ విలువల ఆధారంగా పిల్లల్లో మంచి నైతికత, విద్యా శ్రేష్టత, సామాజిక చైతన్యం మరియు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, నార్త్ అధ్యక్షురాలు హుస్సేన్ బి, ఈస్ట్ అధ్యక్షురాలు ఫైజా ఇరమ్ , సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం, వెస్ట్ అధ్యక్షురాలు ఫర్జానా, సభ్యులు సమీనా కౌసర్, జహీరా, నస్రీన్, నసీమున్నిసా, అబిదా సల్మా, అఫ్‌రోజ్, హజిరా, నూరీ అఫ్షా, షాజియా, సబిహా, ఫర్జానా, సీమా, ఫాతిమా, సీమ అతహర్, సల్మ అఫ్ రోజ్, నూర్జహన్, షభానా మరియు మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

*ఖమ్మం టౌన్, 29 జూన్ (కెరటం న్యూస్):* కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు జూలై 11,12 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలోనీ మంచికంటి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు, ఈ క్లాసుల జయప్రదానికి విరివిగా హార్దిక, ఆర్థిక సహకారాన్ని అందించి శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్ కోరారు. ఆదివారం న స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ లోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎన్నికలలో ఇచ్చిన అంబేద్కర్ అభయహస్తం పథకం ఉన్నట్ట లేనట్టా అని ప్రశ్ని%శీ%చ్చారు. రాజీవ్ యువ వికాసం వలన దళితులకు ఒనగూరేదేమి లేదని అన్నారు. సంక్షేమ పథకాల జాడే లేదన్నారు. ఎన్నో ఆశలతో ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం దళిత యువకులు ఎదురు చూస్తున్నారని, ఏ ఒక్క స్కీమ్ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ పేరుతో ప్రస్తుతం ఉన్న గురుకులాలను ఎత్తివేయడం మానుకోవాలని అన్నారు. నాణ్యమైన విద్యా, వైద్యం అందరికి ఉచితంగా అందించాలని కోరారు. జూలై 11,12 తేదీల్లో ఖమ్మంలో జరిగే క్లాసులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు, క్లాసులకు ముఖ్య అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబుతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరై క్లాసులు బోధించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల భారతి, బండి రమేష్, జిల్లా ఆఫీసు బేరర్స్ పాపిట్ల సత్యనారాయణ, బొట్ల సాగర్, నకరికంటి చిరంజీవి, మాగి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

